**అనుబంధం(అన్నెక్స్)**

క్రెడిట్ కార్డులు, ఏటియం-కం-డెబిట్ కార్డులు మరియు ఇతర ఎలక్ట్రానిక్ బ్యాంకింగ్ ప్రోడక్ట్ ల మీద సర్క్యులర్ ల లోని నిబంధనలు సహకార బ్యాంకుల విషయంలో సవరించబడినవి:

| క్రమ సంఖ్య | వర్తమానంలోని సూచనలు | | | ఈ సర్క్యులర్ నందు సవరించబడిన సూచనలు (పేరా సంఖ్య) |
|---|---|---|---|---|
| | సర్క్యులర్ నం. | పేరా నం. | నిబంధనలు | |
| 1. | ఏప్రిల్ 30, 2015 తేదీ నాటి DCBR. CO. BPD. (SCB). No.1/ 13.05,000/2014-15 | అన్నెక్స్ – 13.1 | బ్యాంకులు మోసాలను నిరోధించడానికి మరియు మోసాల నిరోధక కమిటీలలో / టాస్క్‌ఫోర్స్ చురుకుగా పాల్గొనడానికి అంతర్గత నియంత్రణ వ్యవస్థలను ఏర్పాటు చేయాలి; ఇవి మోసాలను నిరోధించడానికి చట్టాలను రూపొందిస్తాయి. | 4 |
| 2. | జూలై 13, 2007 తేదీనాటి UBD (PCB)Cir.No. 6/09.18.300/ 2007-08 | అన్నెక్స్ I – 5.e.(ii) | ఈ నిబంధనలు కార్డు గ్రహీతను, ఒక ఆబ్లిగేషన్ క్రింద ఉంచుతాయి; తెలుసుకున్న తరువాత వెంటనే బ్యాంకుకి తెలియజేయాలని<br>- కార్డు పోగొట్టుకోవడం, చోరీ జరగడం లేదా దానిని కాపీ చేయడం లేదా ఇతర సాధనాలతో దానిని దురుపయోగ పరచడం; | 5 |

| | | | | |
|---|---|---|---|---|
| | | | - కార్డుగ్రహీత ఖాతాలో ఏవైనా అక్రమలావాదేవీలు రికార్డ్ అయినప్పుడు;<br>- బ్యాంకు ద్వారా ఆ ఖాతా నిర్వహణ లో ఏదైనా పొరబాటు లేదా అవకతవక జరిగినపుడు | |
| 3. | జూలై 13, 2007 తేదీ నాటి UBD(PCB)Cir. No.6/09.18.300/2007-08 | అన్నెక్స్ I – 5.e.(iv) | ఈ షరతులు ఒక కాంటాక్ట్ పాయింట్ ను సూచిస్తాయి, అక్కడ ఎటువంటి నోటిఫికేషన్ నయినా ఇవ్వవచ్చు లేదా అటువంటి నోటిఫికేషన్ పగలు లేదా రాత్రి ఏ సమయంలోనైనా ఇవ్వవచ్చు | 5 |
| 4. | జూలై 13, 2007 తేదీ నాటి UBD(PCB)Cir. No.6/09.18.300/2007-08 | అన్నెక్స్ I – 5h | బ్యాంక్ నియంత్రణలో ఉన్న వ్యవస్థ వైఫల్యం వల్లకార్డు గ్రహీత కు జరిగే ప్రత్యక్ష నష్టాలకు బ్యాంకు బాధ్యత వహించాలని షరతులు సూచించాలి. ఏదేమైనా, చెల్లింపు వ్యవస్థ యొక్క సాంకేతిక విచ్ఛేదం వల్ల కలిగే నష్టానికి బ్యాంక్ బాధ్యత వహించదు........ | 6 మరియు 7 |
| 5. | జూలై 13, 2007 తేదీ నాటి UBD(PCB)Cir. No.6/09.18.300/2007-08 | అన్నెక్స్ I - 4 (a) | బ్యాంకు డెబిట్ కార్డు పూర్తి భద్రతను నిశ్చయపరచాలి. | 4, 6 మరియు 7 |
| 6. | జూలై 13, 2007 తేదీ నాటి UBD(PCB)Cir. No.6/09.18.30 | అన్నెక్స్ I – 4 (e) | కార్డు గ్రహీత కార్డు పోవడం, చోరీ జరగడం లేదా దాని నకలు తయారీ నోటిఫికేషన్ ను బ్యాంకుకు ఇచ్చేంతవరకు కలిగిన నష్టాన్ని భరించాలి; కానీ కార్డు గ్రహీత మరియు | 6 మరియు 7 |

| | | | | |
|---|---|---|---|---|
| | 0/2007-08 | | బ్యాంకు మధ్య ముందుగానే ఒప్పందం తో, ఒక నిర్దిష్ట పరిమితి లేదా స్థిర మొత్తము లేదా లావాదేవీలలో ఒక శాతం వరకు మాత్రమే, కార్డు గ్రహీత కావాలనే మోసపూరితంగా వ్యవహరించినా లేదా నిర్లక్ష్యం వహించినా పై సడలింపు వర్తించదు. | |
| 7. | జులై 13, 2007 తేదీ నాటి UBD(PCB)Cir. No.6/09.18.300/2007-08 | అన్నెక్ష్ I – 4 (f) | కస్టమర్లు వారి పేమెంట్ సాధనం పోయినా, చోరీ చేయబడినా లేదా నకలు తయారుచేయబడినా పగలు లేదా రాత్రి ఏ సమయంలోనైనా ఫిర్యాదు చేయడానికై ప్రతి బ్యాంకు మార్గాలను కల్పించాలి. | 5 |
| 8. | జులై 13, 2007 తేదీ నాటి UBD(PCB)Cir. No.6/09.18.300/2007-08 | అన్నెక్ష్ I – 4 (జి) | కార్డు పోయిందని, చోరీ చేయబడినదని లేదా నకలు తయారుచేయబడినదని నోటిఫికేషన్ అందిన వెంటనే, కార్డు యొక్క తదుపరి ఉపయోగాన్ని నిలిపివేయడానికి బ్యాంకు అన్ని చర్యలను తప్పక తీసుకోవాలి. | 5 |
| 9. | నవంబర్ 15, 2015 వ తేదీ నాటి సర్క్యులర్ DCBR.BPD.(PCB/RCB) No.6/19.51.026/2015-16 | అన్నెక్ష్ – II 4.2.k | కస్టమర్లకు వారి కంప్యూటర్ల భద్రతకు సంబంధించి వివిధ ముందుజాగ్రత్త చర్యలను మరియు ఆర్థిక లావాదేవీలను పబ్లిక్ లేదా ఇంటర్నెట్ కేఫ్ కంప్యూటర్లద్వారా నిర్వహించడం నివారించాలని సూచించాలి. | 4.(v) |